శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

రాష్ట్రంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులపంపిణిలో 2వ స్థానంలో కావలి

□ నెల్లూరుజిల్లాలో నెంబర్‌వన్ స్థానంలో కావలి □ కావలి ఎమ్మెల్యే దగుమాటి

కావలి, మార్చి21 ప్రభాతవార్త ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహకారంతో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణిలో రాష్ట్రంలోనే కావలి 2వ స్థానంలో నిలిచిందని, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లాలో కావలి మొదటిస్థానంలో నిలిచిందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఎంతో ఆనందం వ్యక్తంచేస్తూ తెలిపారు. కావలి తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో శుక్రవారం సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి కార్యక్రమం జరిగింది. 92 మంది లబ్దిదారులకు 80,79,427 లక్షలరూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. రాష్ట్రాభివృద్ధిప్రదాత నారా చంద్రబాబునాయుడు సహకారంతో అభివృద్ధే సంక్షేమం అజెండాగా పెట్టుకుని ముందుకు నడుస్తున్నామన్నారు. తాను అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే 3,17,09,492 లక్షల రూపాయల సిఎం సహాయనిధి చెక్కులను పంపిణి చేశామన్నారు. రాష్ట్రాభివృద్ధికోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రోజుకు 18 గంటలపాటు కష్టపడి పనిచేస్తున్నారన్నారు. నమోదు చేసుకున్న నెలరోజుల్లోనే సిఎం సహాయనిధి లబ్దిదారులకు అందచేస్తున్న ఘనత టిడిపి ప్రభుత్వానిదేనన్నారు. ఆరోగ్యశ్రీ కింద అందుబాటులోకిరాని వైద్యఖర్చులు సిఎం సహాయనిధి ద్వారా లబ్దిదారులకు అందచేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో కావలి నియోజకవర్గం అభివృద్ధిపథంలో పరుగులు తీయిస్తానని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, పమిడి రవికుమార్‌చౌదరి, టిడిపి రాష్ట్ర లీగల్‌సెల్ ఉపాధ్యక్షుడు ప్రముఖ న్యాయవాది పోట్లూరు శ్రీనివాసులు, టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధానకార్యదర్శి జ్యోతిబాబురావు, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరక్టర్ తటవర్తి వాసు, బోగోలు మాలేపాటి నాగేశ్వరరావు, కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, మొగిలి కల్లయ్య, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాలో 28 వేల 122 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

□ రైతుల ఖాతాలకు రూ.60.36 కోట్లు నగదు జమ □ జాయింట్ కలెక్టర్ కార్తీక్

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 21,ప్రభాతవార్త జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 28122 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం 3306 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు జేసి చెప్పారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ 24 గంటల నుంచి 48 గంటల్లోగా రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇప్పటి వరకు 60.36 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించినట్లు జేసి తెలిపారు. రైతులందరూ కూడా దళారుల మాటలు విని తక్కువ ధరకు అమ్ముకోవద్దని సూచించారు. దళారులకు విక్రయిస్తే ధాన్యం డబ్బులు కూడా చాలా ఆలస్యంగా వస్తాయని, ప్రభుత్వానికి విక్రయిస్తే రెండు రోజుల్లోనే డబ్బులు జమవుతున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని, ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ తెలిపారు.

మెడికల్ షాప్స్ పై విజిలెన్స్ అధికారుల దాడులు

నెల్లూరు క్రైమ్, మార్చి 21, ప్రభాతవార్త రాష్ట్రవ్యాప్త తనిఖీల్లో భాగంగా జిల్లా విజిలెన్స్ ఎస్పి రాజేంద్ర కుమార్ పర్యవేక్షణలో విజిలెన్స్ అధికారుల బృందం నెల్లూరు నగరంతో పాటు ఆత్మకూరులోని పలు మందుల దుకాణాలపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం గంజాయిని నిరోధించేందుకు ఆపరేషన్ గరుడ పేరుతో చేపట్టిన ప్రత్యేక కార్యాచరణలో భాగంగా ఎన్ ఆర్ ఎక్స్ మందులను దుకాణాల్లో ఎటువంటి వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందుల దుకాణ యజమానులు మొత్తం కలిగించే ఇటువంటి మందులను విక్రయిస్తుండడంపై ఈ దాడులు నిర్వహించినట్లు విజిలెన్స్ సీఐ నరసింహారావు, శ్రీహరి రావు, సుభానీలు తెలిపారు. ఈ దాడుల్లో పోలుస్తూ కలిపే విషయాలు అధికారులు గుర్తించారు. ఎటువంటి ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయించడం, ఎక్స్పైరీ అయిపోయిన మందులను అమ్మడం, సరైన రికార్డులు లేకుండా మందుల దుకాణ వ్యాపారం నిర్వహించడం వంటి విషయాలు అధికారుల దృష్టికి వచ్చాయి. దాడుల్లో తాము గుర్తించిన విషయాలతో కూడి నివేదికను ఉన్నతాధికారులకు తెలియజేస్తామని విజిలెన్స్ అధికారుల బృందం తెలిపింది. దాడుల్లో ఔషధ నియంత్రణ శాఖ ఏడి వీరకుమార్, డిసిటిఓ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదేశాలతో ఆంజనేయ సి ఫుడ్స్ కంపెనీ ఆకస్మిక తనిఖీలు

□ మైనర్ బాలికలు ఉంటే సీజ్ పూర్తి విచారణ చేసి చర్యలు తీసుకుంటాం

కొడవలూరు, విడవలూరు, మార్చి 21, ప్రభాతవార్త మండలంలోని నార్త్ రాజుపాలెంలో ఉన్న ఆంజనేయ సి ఫుడ్స్ కంపెనీ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కంపెనీ లో జరుగుతున్న సి ఫుడ్స్, అలాగే పని యువతని గుర్తింపు చర్యలు తీసుకున్నారు. మైనర్ బాలికలు 12 కంపెనీల్లో పనిచేస్తున్నారని సమాచారం అందులో భాగంగా, ప్రతి బాలికను పరిశీలన చేసి తదుపరి చర్యలతో పాటు సీజ్ చేయడం జరుగుతుందని సురేష్, మాధురిలు తెలిపారు. ఒరిస్సా, బెంగాల్, పంజాబ్ దేశాల నుండి మైనర్ బాలికలు ఎందుకు వచ్చారు వారిని గుర్తించి వారి వారి ప్రాంతాలకు పంపడం జరుగుతుందన్నారు. రాపోర్ట్స్ పిల్లలు ఉన్నారా వారిని గుర్తించడం కోసం జాయింట్ టీం వేగవంతంగా తనిఖీలు చేపట్టారు. అలాగే పని చేస్తున్న యువత వద్ద ఆధార్ కార్డులు తనిఖీలు చేశారు. కొంతమంది ఆధార్ కార్డులు మార్చుకొని ఉన్నారని వాటిని కూడా పూర్తి స్థాయిలో విచారణ జరుగుతుంది తదుపరి పూర్తి సమాచారం స్వీకరించి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పలు శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సోమశిల నీటిమట్టం

అనంతసాగరం, మార్చి21, ప్రభాతవార్త: మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శుక్రవారం సాయంత్రానికి 0 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 54.630టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350, ఎన్ఎఫ్‌సికి 400, పెన్నా డెల్టాకు 500, కండలేరు వరద కాలువకు200 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 97.140 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

కూటమి ప్రభుత్వంలో తొమ్మిది నెలలుగా ఎంతో అభివృద్ధి : కావలి ఎమ్మెల్యే

కావలి, మార్చి21 ప్రభాతవార్త కూటమి ప్రభుత్వంలో గత తొమ్మిది నెలలుగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం జరుగుతూనే ఉన్నాయని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. కావలి టిడిపి కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కావలి నియోజకవర్గంలో 51 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందన్నారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జి మంత్రి, పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను కలవడం జరిగిందన్నారు. రైతుల సమస్యలు తెలియచేయడం జరిగిందని తెలిపారు. రైతులకు తప్పక మేలుచేస్తానని మంత్రి నాదెండ్ల హామీ ఇచ్చారన్నారు. కావలికి సంబంధించిన సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగిందన్నారు. కావలి నియోజకవర్గంలోని కొండబిట్రగుంట బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయన్నారు. సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఎమ్మెల్యే దగుమాటి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ముందుస్తుగా ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఇన్‌చార్జిమంత్రి ఫరూక్ సతీమణి మృతిపట్ల సంతాపం తెలిపారు. ఈ సమావేశంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, పట్టణ ప్రధానకార్యదర్శి జ్యోతిబాబు రావు, రాష్ట్ర కార్యదర్శులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, పమిడి రవికుమార్‌చౌదరి, మొగిలి కల్లయ్య, లీగల్‌సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రముఖ న్యాయవాది పోట్లూరు శ్రీనివాసులు, దగదర్తి మండల అధ్యక్షులు అల్లం హనుమంతరావు, అల్లూరు మండల అధ్యక్షుడు బండి శ్రీనివాసులురెడ్డి, బోగోలు మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరక్టర్ తటవర్తి వాసు, కావలి మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి కావలి పట్టణ మహిళా అధ్యక్షురాలు అర్షియాబేగం, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సక్ష్యం అంగన్‌వాడీ, పోషన్ అభియాన్ 2.0 కింద ఏపీకి నిధుల తగ్గుదల వాస్తవమేనా.?

నెల్లూరు రూరల్, మార్చి 21, ప్రభాతవార్త సక్ష్యం అంగన్వాడీ, పోషణ్ అభియాన్ 2.0 కింద ఆంధ్రప్రదేశ్‌కు నిధుల కేటాయింపు తగ్గిందనేది వాస్తవమేనా అని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. సక్ష్యం అంగన్‌వాడీ, పోషన్ అభియాన్ 2.0 పథకాలు మూడుగా పునర్వ్యవస్థీకరించబడినది నిజమేనా అని ఆరా తీశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విడుదల చేసిన నిధులు 2019 - 20లో రూ. 825 కోట్ల నుంచి 2023 - 24లో రూ.705 కోట్లకు తగ్గడానికి గల కారణాలపై ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌కు 2019 - 20 నుంచి ఫిబ్రవరి 2025 వరకు కేటాయించిన నిధుల వివరాలు ఆరా తీశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. పోషకాహార లోపం సమస్యను పరిష్కరించడానికి 15వ ఆర్థిక సంఘం సిఫార్సులతో అంగన్వాడీ, పోషణ్ అభియాన్, కౌమార బాలికల కోసం పథకంలో భాగంగా మూడు ప్రధాన అంశాలుగా వర్గీకరించామన్నారు. 6 నెలల నుంచి 6 ఏళ్ల వయస్సున్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, 14 - 18 ఏళ్ల అమ్మాయిలు, ఈశాన్య ప్రాంతాలవారి కోసం పోషన్ పథకం కింద సప్లిమెంటరీ న్యూట్రిషన్ ప్రోగ్రామ్(ఎస్ఎన్‌పి) అమలు చేయబడుతుందన్నారు. బాల్యం సంరక్షణ, విద్యను ప్రోత్సహించడం, అంగన్‌వాడీలను ఆధునీకరించడం, వాటిలో మౌలిక సదుపాయాలు కల్పించడం వంటివి ఉన్నాయన్నారు. వార్షిక కార్యక్రమ అమలు ప్రణాళిక(ఎపిఐపి) సమావేశాల సమయంలో సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాల నుంచి స్వీకరించబడిన ప్రతిపాదనల ఆధారంగా మిషన్ పోషణ్ 2.0 కింద ఆయా రాష్ట్రాలకు నిధుల కేటాయింపు జరుగుతుందన్నారు. 2019- 20 ఆర్థిక సంవత్సరం నుండి ఫిబ్రవరి 2025 వరకు మిషన్ పోషణ్ 2.0 కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన/విడుదల చేసిన నిధుల వివరాలు ఇలా ఉన్నాయన్నారు. 2019 - 20లో 825.24 కోట్లు, 2020 - 21లో 701.82 కోట్లు, 2021 - 22లో 744.60 కోట్లు, 2022 - 23లో 827.79 కోట్లు, 2023 - 24లో 705.68 కోట్లు కాగా 2024 - 25లో భాగంగా ఫిబ్రవరి చివరికి 521.79 కోట్లు కేటాయించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్న ఖర్చు చేయని నిధులు, రాష్ట్రం చేసిన అదనపు వ్యయంతో పాటు సింగిల్ నోడల్ ఏజెన్సీ (ఎస్ఎన్ఎ) నిబంధనలను పాటించిన మేరకు ఆయా ఆర్థిక సంవత్సరాల్లో విడుదల చేయబడతాయన్నారు. మిషన్ పోషణ్ 2.0 కింద పోషకాహార లోపాన్ని తగ్గించడానికి, మెరుగైన ఆరోగ్యం, రోగనిరోధక శక్తి పెంచడానికి తీవ్రమైన అక్యూట్ మాల్ న్యూట్రిషన్ (ఎస్ఎఎం)/

మోడరేట్ అక్యూట్ పోషకాహార లోపం(ఎంఎఎం) వంటి వాటిని ఆయుష్ పద్ధతుల ద్వారా సరిదిద్దడంపై దృష్టి పెడుతున్నామన్నారు.

మసీదులకు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా వాటర్ కూలర్ల వితరణ

ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు

కోవూరు, మార్చి 21 ప్రభాతవార్త శాంతి, సహనం పాటించండి. దానధర్మాలు చేసి పేదలను ఆదుకోండి. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని విపిఆర్ ఫౌండేషన్ ద్వారా కోవూరు నియోజకవర్గ పరిధిలోని మసీదులకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి 60 వాటర్ కూలర్లు అందచేశారు. ఈ సందర్భముగా ఆమె నియోజకవర్గ ముస్లిం ప్రజానీకానికి ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియ చేసారు. ఉపవాస దీక్ష వున్న వారికి చల్లటి నీరు అందివ్వాలన్న లక్ష్యంతో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో మసీదులకు వాటర్ కూలర్లు అందిస్తున్నట్టు తెలిపారు. పవిత్ర రంజాన్ సందర్భంగా భక్తి శ్రద్ధలతో వుండాలని ఆమె కోరారు. ఈర్షా ద్వేషాలకు దూరంగాశాంతి, సహనం అలవర్చు కోవాలని ఆమె సూచించారు. ప్రతి ఒక్కరు పరోపకారం, పరమత సహనం పాటించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ ఛైర్మన్ మోర్ల సుప్రజ, వైస్ ఛైర్మన్ యరటపల్లి శివకుమార్ రెడ్డి,పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, మైనారిటి నాయకులు ఇంతియాజ్, జమీర్, జహంగీర్, ఫిరోజ్, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.



అన్నదాతలను ,మిల్లర్లు ఇబ్బంది పెడితే సహించే ప్రసక్తే లేదు

□ సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

వెంకటాచలం, మార్చి 21, ప్రభాతవార్త: రైతులు ఆరుగాళం కష్టపడి పండించిన ధాన్యాన్ని తక్కువ ధరకు విక్రయించాలని మిల్లర్లు చూస్తే సహించే ప్రసక్తే లేదని శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. వెంకటాచలం మండలం లోని గొలగమూడిలో ధాన్యం కొనుగో లు ప్రక్రియను పరిశీలించిన సోమిరెడ్డి. ప్రభుత్వం కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసి 24 గంటల్లోనే నగదు జమ చేస్తోంది.కొనుగోలు ప్రక్రియను కూడా సులభతరం చేశారు దళారుల మాయలో పడకుండా కొంచెం ఓపికగా వ్యవహరించి ఎంఎస్పీకి అమ్ముకోండి కష్టపడి పండించిన ధాన్యాన్ని రైతులు తక్కువ ధరకు ఎందుకు అమ్ముకోవాలని అని సూచించారు.బీపీటీ సాగు చేసిన రైతులు మాత్రం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.బ్యాంకు గ్యారెంటీలు ఇవ్వని రైసుమిల్లర్లపై విషయంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సీరియస్ గా ఉన్నారు అన్నారు.రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమవుతోందన్నారు.తేమ శాతం 17 ఉంటే ఒక్క గింజ అదనంగా తీసుకోకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నారు.ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని విక్రయించుకునే విషయంలో రైతులు కొంచెం ఓపికతో వ్యవహరించాలి.ధాన్యం అమ్ముకునే విషయంలో ఏ ఇబ్బంది వచ్చినా మా కార్యాలయాన్ని సంప్రదించఆలన్నారు. ఎమ్.పి.డి.ఒ కల్పన,అగ్రికల్చర్ వ్యవసాయ శాఖ ఎఈ హరీష్ కరుణాకర్ రెడ్డి.రైతు సంఘ నాయకులు రావూరు రాథ కృష్ణ నాయుడు సర్వేపల్లి డిస్ట్రిబ్యూట్ చైర్మన్ నాగార్జున్ రెడ్డి గొలగమూడిలో ఉన్న టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

కళ్ల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి

కోవూరు, మార్చి 21 ప్రభాతవార్త : ఈ వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆప్తమాలిక్ అసిస్టెంట్ కె. లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో కళ్ల పరీక్షలు నిర్వహించారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న లక్ష్మీపార్వతి వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు శుక్రవారం ఎన్‌పీహెచ్‌సీఈ కార్యక్రమంలో భాగంగా ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇర్ఫాన్ పర్యవేక్షణలో వృద్ధులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవుని శరీరంలో కళ్లు ప్రధానమని, వాటి పట్ల నిర్లక్ష్యం చూపితే జీవితమే అంధకారం అయ్యే పరిస్థితి వస్తుందని దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ ఆశ్రమంలో ఉన్న వృద్ధులు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు నిర్వహించుకుని మందులు కూడా వాడాలన్నారు. అవసరమైన వారికి కళ్లద్దాలు కూడా ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇటువంటి మంచి అవకాశాలను వారు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

ఎన్ఆర్ఇజిఎస్ బహిరంగ ప్రజావేదిక

విడవలూరు, మార్చి 21 ప్రభాతవార్త మండలంలో 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో ఎన్ఆర్ఇజిఎస్ జరిగిన ఇతర పనులకు సంబంధించి సోషల్ ఆడిట్ బహిరంగ ప్రజావేదిక స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణములో జరుగునున్నట్లు ఎంపీడీవో నగేష్ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి డ్వామా పిడి బి. గంగాభవాని, జిల్లా, మండల అధికారులు, సోషల్ ఆడిట్ ఎస్ఆర్పి, డిఆర్పీలు, ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొంటారు.

లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానానికి పంచలోహ గరుడవాహనం బహూకరణ

ఆత్మకూరు, మార్చి21, ప్రభాతవార్త: ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని తిరునాళ్ళతిప్పలోని శ్రీలక్ష్మీనర్సింహస్వామి దేవస్థానానికి పంచలోహ గరుడవాహనాన్ని శుక్రవారం బహూకరించారు. పట్టణానికి చెందిన చల్లా వీధి వాస్తవ్యులు చల్లా రామకృష్ణారెడ్డి-జ్యోతి, చల్లా మల్లిఖార్జునరెడ్డి-హరిత, చల్లా శివకుమార్‌రెడ్డి-సుమతి దంపతులు పంగలోహ గరుడ వాహనాన్ని బహూకరించారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి గరుడ వాహనం బహూకరించడంతో తమకెంతో ఆనందంగా ఉందన్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ దంపతులను ఆశీర్వదించారు.

జాబ్‌మేళాకు 52 మంది విద్యార్థుల ఎంపిక

కావలిరూరల్, మార్చి21 ప్రభాతవార్త కావలి శ్రీసాయి డిగ్రీకళాశాలనందు పోర్టుమేనేజ్‌మెంట్ సర్వీసువారు నిర్వహించిన జాబ్‌మేళాలో థార్డ్‌ఇయర్ ఇంటర్నల్‌షిప్ కంప్లీట్ చేసుకున్న బిఎస్‌సి, బికాం, బిఎ విద్యార్థులు, పూర్వవిద్యార్థులందరూ కలిసి 150 మందికి పైగా పాల్గొనడం జరిగింది. ఇందులో విద్యార్థులు తమ ప్రతిభనుచూపి అన్ని రౌండ్స్ కంప్లీట్ చేసుకుని చివరకు 52 మంది విద్యార్థులు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ జి.రమణారెడ్డి, ప్రిన్సిపాల్ షేక్.బీబావలి పాల్గొని మాట్లాడారు. మా కళాశాల విద్యార్థులు ఇటీవల రిలీజ్ చేసిన డిగ్రీ 5వ సెమిస్టర్ ఫలితాలలో యూనివర్సిటి ర్యాంకులు సాధించారని అలాగే కళాశాలలో నిర్వహించిన జాబ్‌మేళాలో 52 మంది విద్యార్థులు ఎంపిక అయినవారిని అభినందించడం జరిగింది. వీరికి త్వరలో 3నెలల ట్రైనింగ్ ఉంటుందని నియామకపత్రాలు వారి మెయిల్స్‌కు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకబృందం పాల్గొన్నారు.

న్యాయవాదులకు ఆరోగ్యభీమా కల్పించాలి

కావలిరూరల్, మార్చి21 ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్‌లోని న్యాయవాదులకు వెంటనే ఆరోగ్యభీమా కల్పించాలని న్యాయవాది, సామాజిక కార్యకర్త ఐ. సాయిప్రసాద్ ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడారు. న్యాయవాదులు ఆరోగ్యభీమా విషయంలో ప్రీమియం కట్టి నాలుగుమాసాలు గడిచినా వారి ఆరోగ్యానికి భీమా వర్తింపచేయడంలో జాప్యం జరుగుతుందని తెలియచేశారు. దీని విషయంలో బార్‌కౌన్సిల్ త్వరగా స్పందించాలని తెలియచేశారు. ఇటీవల కాలంలో న్యాయవాదులు వృత్తిపరంగా అనేక ఆరోగ్యసమస్యలు ఎదుర్కొంటున్నారని తద్వారా ఒక్కొక్క సారి ప్రాణాలు కూడా కోల్పోతున్నారని తెలియచేశారు. అదే ఆరోగ్యభీమా అమల్లో ఉంటే ప్రతి న్యాయవాదికి వారి ఆరోగ్యంపై ఒక భరోసా ఉండేదని ఆరోగ్యభీమా లేకపోవడంతో అనేక మంది న్యాయవాదులు ఆర్థిక ఇబ్బందులతో ఉన్నారని తెలియచేశారు. ఇప్పటికైనా ఎటువంటి జాప్యం చేయకుండా వెంటనే న్యాయవాదులకు ఆరోగ్యభీమా వర్తింపచేసే విధంగా బార్‌కౌన్సిల్‌వారిని కోరడం జరిగిందని తెలిపారు.

ఇఫ్తార్ విందును ఏర్పాటుచేసిన గుంటుపల్లి దంపతులు

కావలిరూరల్, మార్చి21 ప్రభాతవార్త కావలి ముసునూరు శ్రీ రాఘవేంద్రకాలనీలోని మసీదులో పవిత్ర రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని ఉపవాసం ఉంటున్న ముస్లిం సోదరులకు శుక్రవారం కావలి నియోజకవర్గ లీగల్‌సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, శ్రీదేవిచౌదరి దంపతులు ఇఫ్తార్‌విందును ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి దంపతులకు కృతజ్ఞతలు తెలియచేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

మెగా ఉచిత కంటి వైద్య శిబిరం

వింజమూరు, మార్చి 21, ప్రభాతవార్త వింజమూరు పట్టణంలోని ప్రసన్నరెడ్డినగర్‌లో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో ఈనెల 23న ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఆలయ ట్రస్టు చైర్మన్ కరకల మాల కొండరెడ్డి పర్యవేక్షణలో నిర్వహించబడుతుందని ఆలయ కమిటీ సభ్యులు చేబ్రోలు వసంత కుమార్, శ్రీకర్ల రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ కంచి కామకోటి మెడికల్ ట్రస్టు గుంటూరు జిల్లా పెద్దకాకాణి లోని శంకర కంటి ఆసుపత్రి వారు జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా ఈ వైద్య శిబిరంను నిర్వహించబడుతుందన్నారు. ఈ శిబిరంను కంటి సమస్యలతో బాధపడుతున్న వారు సద్వినియోగపరుచుకోవాలన్నారు. పిల్లలకు పెద్దలకు, వృద్ధులకు ఉచిత వైద్య సంప్రదింపులు ఇవ్వడం జరుగుతుందన్నారు. కంటి పరీక్షలు నిర్వహించిన వారికి అవసరమైన శస్త్రచికిత్సలు శంకర నేత్రాలయంలో నిర్వహిస్తారన్నారు. కంటి లోపల అద్దం అమర్చే చికిత్స కూడా చేయడం జరుగుతుందని తెలిపారు. శిబిరంలో పిల్లల సాధారణ కంటి సమస్యలు మెల్లకన్ను, శుక్లములు కంటి నుండి నీరు కారుట, దెబ్బల వలన సంభవించిన నల్లగుడ్లు సమస్యలకు వైద్య సేవలు అందించబడతాయన్నారు. ఈ శిబిరంకు వచ్చే వారు ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు జిరాక్స్‌లు, కుటుంబ సభ్యుల ఫోన్ నెంబరు తీసుకొని రావాలని వారు కోరారు.

కండలేరులో49.900 టీయంసీల నిటిమట్టం

కండలేరుడ్యాం(రాపూరు), మార్చి21ప్రభాతవార్త మండలంలోని కండలేరు జళాశయంలో శుక్రవారం ఉదయం 6 గంటలకు 49.900 టీయంసీల నిటి మట్టం నమోదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. జళశయంనుండి అవుట్ ఫ్లోగా హెడ్ రెగ్యులేటర్ నుండి 610 క్యూసె క్కు లు,లో లెవల్ స్లూయిస్ ద్వారా 10 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 80 క్యూసెక్కుల చోప్పున మొత్తం 700 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఎఇ తిరుమలయ్య తెలిపారు.

ఎస్సీ వర్గీకరణకు తీర్మానం చేసిన చంద్రబాబుకు ధన్యవాదాలు

రాపూరు, మార్చి21ప్రభాతవార్త రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అనుకూలంగా అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మనం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఎమ్మార్పిఎస్ తరపున దన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎమ్మార్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి గోవిందు రంగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు మద్దతునిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే2024 ఆగష్టు 1న వర్గీకరణ చేసుకునే అధికారాన్ని రాష్ట్రాలకు ఇస్తూ సుప్రింకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పును స్వాగతించి, వర్గీకరణకు వన్‌మెన్ కమీసన్ రాజీవ్ మిశ్రా ఇచ్చిన రిపోర్టును వెంటనే అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమెదించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాదిగల గుండెలలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు 1999లో వర్గీకరణ అమలు చేయడం వలన 2004 దాకా వర్గీకరణ చేసుకునే అధికారం రాష్ట్రాలకు ఇచ్చిందని చంద్రబాబు నాయుడు దూరదృష్టి దర్దికత కలిగిన నాయకుడు అని రంగయ ఆ ప్రకటనలో కోనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాధించి పెట్టిన రిజర్వేషన్ ఫలాలను ఎస్సీల్లోని 59 ఉప కులాలకు వారి,వారి జనాభా నిష్పత్తి ప్రకారం అందరికి సమానంగా అందాలన్నదే ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపకుడు,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఉద్ధేశమన్నారు. అ లక్ష్యాన్ని నేరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని, భవిష్యత్తులో మాదిగ ఉప కులాలు మొత్తం ప్రభుత్వానికి అండగా నిలబడాలని ఆయన పిలుపునిచ్చారు.

ఎన్ఆర్ఇజిఎస్ బహిరంగ ప్రజావేదిక

విడవలూరు, మార్చి 21 ప్రభాతవార్త మండలంలో 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో ఎన్ఆర్ఇజిఎస్ జరిగిన ఇతర పనులకు సంబంధించి సోషల్ ఆడిట్ బహిరంగ ప్రజావేదిక స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణములో జరుగునున్నట్లు ఎంపీడీవో నగేష్ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి డ్వామా పిడి బి. గంగాభవాని, జిల్లా, మండల అధికారులు, సోషల్ ఆడిట్ ఎస్ఆర్పి, డిఆర్పీలు, ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొంటారు.

లింగసముద్రం ఎస్సైగా నారాయణ బాధ్యతలు స్వీకరణ

లింగసముద్రం, మార్చి 21, ప్రభాతవార్త లింగసముద్రం మండల ఎస్సైగా నారాయణ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. జిల్లా ఆదేశాల మేరకు నారాయణ మండలానికి బదిలీపై వచ్చారు, గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్సై మొహమ్మద్ సుభాని నెల్లూరు వీఆర్‌కు బదిలీ చేశారు.

సంతాపం తెలిపిన ఆనం

నెల్లూరు, మార్చి 21, ప్రభాతవార్త-వైద్యం నెల్లూరు జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ సతీమణి షహనాజ్ మృతి పట్ల రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ఆమె ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి మనోధైర్యం ఇవ్వాలని ఆ భగవంతుడ్ని ప్రార్థిస్తున్నానన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

కనీస అవసరాలకు గురుకులాలకు నిధులు విడుదల చేయాలి

తోటపల్లిగూడూరు, మార్చి 21, ప్రభాతవార్త గురుకుల పాఠశాలలో కనీస అవసరాలు తీర్చుకునేందుకు తమ వద్ద నిధులు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటూ సొంత డబ్బులు ఖర్చు పెట్టుకుంటున్నామని గురుకుల పాఠశాలల ఉద్యోగులు వాపోతున్నారు. ఉదాహరణకు తోటపల్లిగూడూరు మండలం కోడూరు పంచాయతీలోని మహాలక్ష్మీపురం గ్రామంలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలలో కనీస సంవత్సరాలకు ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు రాక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆ పాఠశాల నిర్వాహకులు వాపోతున్నారు. గడిచిన 18 నెలలుగా తమ పాఠశాలకు రావాల్సిన నిధులు రాక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు వెల్లడిస్తున్నారు. గడిచిన 18 నెలల్లో ఇప్పటికి తమ సొంత నిధులు సుమారు రెండు లక్షల దాక ఖర్చు పెట్టామని మాకు ఇప్పుడైనా ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేయాలని వారు కోరుకుంటున్నారు. ప్రధానంగా గురుకుల పాఠశాలలో బాత్రూములు గాని, డ్రైనేజీలు గాని లోపల శుభ్రతగా ఉంచేందుకు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం గురుకులాల్లో శుభ్రత కోసం నెలకు పది వేల రూపాయలు మంజూరు చేస్తుందని అవి సరిపోవడం లేదని, అది కాక ఇచ్చే పది వేల రూపాయలు కూడా సకాలంలో ఇవ్వడం లేదని, దీంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాల నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఉదయగిరి ఆనకట్టలో గుర్రపు డెక్క తుంగ తొలగింపు చర్యలు

ఉదయగిరి, మార్చి 21, ప్రభాతవార్త మండల కేంద్రమైన ఉదయగిరి ఆనకట్ట నీటిలో ఏపుగా పెరిగి ఉన్న తుంగ గుర్రపు డెక్కలను మత్స్యకారులు శుక్రవారం తొలగింపు చర్యలు చేపట్టారు. పలువురు మాట్లాడుతూ నీటిలో గుర్రపు డెక్క తుంగ పెరిగిపోవడంతో చేపలు పట్టుకునేందుకు తాము ఇబ్బందులు పడుతున్నామన్నారు. సంబంధిత అధికారులకు తెలిపిన పట్టించుకోకపోవడంతో తామే సొంత నిధులు వెచ్చించుకుని తొలగిస్తున్నామన్నారు. కట్టాలో లక్ష రూపాయలు వెచ్చించి చేప పిల్లలను వదిలేమన్నారు. సంబంధిత అధికారులు ముందు ఎంత మొరపెట్టుకున్నా ఫలితం లేదని మేమే స్వయంగా చేస్తున్నామన్నారు.

గండిపాలెంలో గంగమ్మ తల్లికి విశేష పూజలు

ఉదయగిరి, మార్చి 21, ప్రభాతవార్త ఉదయగిరి మండల పరిధిలోని గండిపాలెం పున్నెబోయిన చెంచురామయ్య జలాశ సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీ గంగమ్మ తల్లి ఆలయంలో శుక్రవారం సందర్భంగా భక్తులు అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయానికి వచ్చి అమ్మవారికి సుగంధ ద్రవ్య పంచామృతాలతో అభిషేకాలు నిర్వ హించారు అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు గోత్రనామాలతో పూజలు చేయించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయానికి మహిళలు పసుపు కుం కుమాలతోటి ఒక్క పొద్దులు తోటి అమ్మవారికి పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

కాకాణితో చలపతిరావు బేటీ

కొడవలూరు, విడవలూరు, మార్చి 21, ప్రభాతవార్త మండలం నార్త్ రాజుపాలెం గ్రామానికి చెందిన జిల్లా మాజీ డీసీఎంఎస్ చైర్మన్, వైకాపా జిల్లా అధికార ప్రతినిధి వీరి చలపతిరావు సర్వేపల్లి మాజీ ఎమ్మెల్యే, వైకాపా నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి నివాసంలో శుక్రవారం భేటీ అయ్యారు. పలు కీలక అంశాలపై చర్చించారు.

నేడు ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే రాక

కొడవలూరు, విడవలూరు, మార్చి 21, ప్రభాతవార్త మండల కేంద్రం మసీదులో జరుగుతున్న పవిత్రమైన ముస్లిం సోదరుల రంజాన్ పండుగ వేడుకల్లో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యురాలు, కోవూరు శాసన సభ్యురాలు విప్తారు. రానున్నట్లు మండల ఇంచార్జ్ ముంగమూరి శ్రీహరి రెడ్డి తెలిపారు. మండల నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలన వ్యవసాయాధికారి సత్యవాణి

కొడవలూరు విడవలూరు, మార్చి 21, ప్రభాతవార్త: మండలంలోని రామన్నపాలెం, మానేగుంటపాడు గ్రామాలలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా వ్యవసాయ అధికారిని పి. సత్యవాణి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ధాన్యం కొనుగోలుకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రైతులు ధాన్యం కొనుగోలు నందు17 తేమ శాతం కన్నా ఎక్కువగా ఉన్నప్పుడు 1 శాతం తెమకి ఒక క్వింటాకి ఒక కేజీ వంతున దాన్యం ఇచ్చి అమ్ముకోవచ్చని తెలియజేశారు. రైతులు ధాన్యం కొనుగోలు ద్వారానే అమ్ముకుని మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని సిహెచ్ శ్రీలక్ష్మి, వెంకట్రావు, నిహారిక, సొసైటీ సీఈఓ కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

10వ తరగతి హిందీ పరీక్షకు5 మంది విద్యార్థులు గైర్హాజరు

ఉలవపాడు, మార్చి 21, ప్రభాతవార్త పదో తరగతి ఇంగ్లీష్ పరీక్షకు ఉలవపాడు మండలంలో ఐదు మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారి పీవీ రమణయ్య తెలిపారు. ఉలవపాడు మండలంలోని నాలుగు పరీక్షా కేంద్రాలలో 632 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా కేవలం 627 మంది మాత్రమే పరీక్ష రాసినట్లు ఆయన తెలిపారు. రామాయపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 177 మంది విద్యార్థులకు ఇద్దరు విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఉలవపాడు జూనియర్ కళాశాలలో 156 మంది విద్యార్థులకు ఇద్దరు విద్యార్థులు గైర్హాజరయ్యారు. శ్రీ సాయి హైస్కూల్లో 159 మంది విద్యార్థులకు గాను ఒక్కరు గైర్హాజరైనట్లు ఎంఈఓ రమణయ్య తెలిపారు. ఉలవపాడు మండలంలో పదో తరగతి పరీక్షలు జరుగుతున్న నాలుగు పరీక్షా కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ ఎం.హరిప్రసాద్, ఇంగ్లీష్ పరీక్ష జరుగుతున్న తీరుతెన్నులను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేసినట్లు ఎంఈఓ తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రంపై రైతులకు అవగాహన

ఉలవపాడు, మార్చి21, ప్రభాతవార్త మండలంలోని వీరేపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంపై సర్పంచ్ కే.వెంకట సుధారాణి అధ్యక్షతన రైతులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల స్పెషల్ ఆఫీసర్ ఎం.వెంకటేశ్వరరావు, తహశీల్దార్ టి.శ్రీనివాసులు, వ్యవసాయాధికారిణి బి.తిరుమలజ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రం చాగొల్లు వద్ద అమ్ముకోవాలని, ప్రభుత్వం వారు క్వింటాకి రూ.2320 మద్దతు ధర కల్పించటం జరిగిందని తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ సుమలత, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ తిరుమలరావు, రైతులు లక్కంరాజు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిపై అవగాహన ర్యాలీ

ఉదయగిరి, మార్చి21, ప్రభాతవార్త మండల కేంద్రమైన ఉదయగిరిలోని ఆరోగ్య సిబ్బంది జాతీయ క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా శుక్రవారం గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఉదయగిరి పట్టణం నందు ఈనెల 24న నిర్వహించే జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన దినంలో భాగంగా స్థానిక ప్రైవేటు స్కూల్ విద్యార్థులు, గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య సిబ్బంది, ఉదయగిరి టీబీ యూనిట్ సిబ్బందితో స్థానిక నాగులబావి వీధి నుండి పంచాయతీ బస్టాండ్ వరకు క్ష వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ ఎం.శివ కల్పన మాట్లాడుతూ క్షయ వ్యాధి మైక్రో బ్యాక్టిరియా ట్యూబర్కులై అనే సూక్ష్మక్రిమి ద్వారా వ్యాపిస్తుందని తెలియజేశారు. క్షయ వ్యాధి అంటు వ్యాధిని తుమ్మిన, దగ్గిన, గాలి తుంపర్ల ద్వారా ఒకరి నుంచి ఒకరికి వ్యాపిస్తుందని ఆమె తెలియజేశారు. ఈ వ్యాధి లక్షణాలు ముఖ్యంగా రెండు వారాలకు మించి జ్వరం, దగ్గు, దగ్గులో కల్లె పడటం, ఎక్స్‌రేలో మరక ఉండటం. ఈ లక్షణాలు కనిపించిన వెంటనే దగ్గరలో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్లో గళ్ళ పరీక్ష చేయించుకోవాలని తెలియజేశారు. క్షయ వ్యాధి లక్షణాలు, నివారణ చర్యల గురించి వివరించారు. క్షయ వ్యాధి రాకుండా బీసీజీ టీకాలు వేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గండిపాలెం హెల్త్ ఎడ్యుకేటర్ కలసపాటి వెంకటసుబ్బయ్య, ఎస్ఈఓ ఎస్జి నౌషద్ బాబు, పర్యవేక్షకులు చెన్నయ్య, అంకమ్మ, టీబీ యూనిట్ సిబ్బంది బోగ్యం వెంకటేశ్వర్లు, సీహెచ్ సుధాకర్, వి.మురళి, ఎం.వెంకటరమణ, షేక్ ఖాజా , నవాజ్, ప్రధానోపాధ్యాయులు ఎస్‌కే ఆవాజ్, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

మండలానికో MSME పార్కుల ఏర్పాటుతో నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తాం: ఎమ్మెల్యే

కోవూరు, మార్చి 21 ప్రభాతవార్త తహసీల్దారులు, జిల్లా పరిశ్రమల శాఖా అధికారులతో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిసమీక్ష. చిన్నమధ్య తరగతి పరిశ్రమలను ప్రోత్స హించే దిశగా చంద్రబాబు నా యుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాం తిరెడ్డి మండలానికో MSME పార్క్ కోసం స్థలసేకరణ,పరిశ్రమలు ఏర్పాటుకోసం కావాల్సిన మౌలిక వసతులపై ఆమె కోవూరు నియోజకవర్గ పరిధిలోని తహసీల్దారులు, జిల్లా పరిశ్రమల శాఖా అధికారులతో నెల్లూరు నగరంలోని ఆమె నివాసంలో ఎమ్మెల్యేప్రశాంతిరెడ్డి సమీక్షసమావేశం నిర్వహించారు. ఆమె మండలాల వారీగా ప్రభుత్వ భూముల లభ్యత గురించి ఆరాతీశారు. జాతీయరహదారికి మూడు కిలోమీటర్ల పరిధిలో కనీసం 10ఎకరాల నుంచి 100 ఎకరాలవరకు భూసేకరణ చేసేలా తహసీల్దారులకు సూచించారు. గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం చిన్న, మధ్య తరగతి పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాళెం, కోవూరు, విడవలూరు తహసీల్దారులతో పాటు జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జీ మంత్రి ఫరూక్ సతీమణి షహనాజ్ మృతి పట్ల ఎంపీ విచారం

కోవూరు, మార్చి 21 ప్రభాతవార్త రాష్ట్ర న్యాయ, మైనారిటీ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ సతీమణి శ్రీమతి షహనాజ్ మృతి పట్ల నెల్లూరు పార్లమెంట్ వేమిరెడ్డి ప్రభాకర్‌డ్డి సంతాపం తెలిపారు.హనాజ్ మృతి పట్లవిచారం వ్యక్తంచేశారు. ఆత్మకుశాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యం ఇవ్వాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నానన్నారు.ఆయన కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలి యజేశారు.

క్షయవ్యాధిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కావలి, మార్చి21 ప్రభాతవార్త క్షయవ్యాధిపట్ల ప్రజలు అవగాహన తోపాటు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ మేఘనాథ్, డాక్టర్ మహేష్‌లు పిలుపునిచ్చారు. ప్రపంచ క్షయవ్యాధి వారోత్సవాలలో భాగంగా కావలి పట్టణంలోని రాజీవ్‌నగర్ ఆరోగ్య కేంద్రం, వెంగళరావునగర్ ఆరోగ్యకేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ, అవగాహనాసదస్సులు జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రపంచ ఆరోగ్యాన్ని క్షీణింపచేసే వ్యాధులలో ముఖ్యమైన వ్యాధి క్షయవ్యాధి అని దీనిపట్ల అవగాహన ఉండాలన్నారు. రెండువారాలపైన దగ్గు, గళ్లపడడం, జ్వరం రావడం బరువుతగ్గడంలాంటి లక్షణాలు కనిపించినయెడల సమీపఆరోగ్యకేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఒకవేళ రోగ నిర్ధారణ అయినచో డ్రగ్ రెసిస్టెంట్ పరీక్షలు, మందులు వాడుకోవాలన్నారు. అంతే కాకుండా ప్రధానమంత్రి టి.బి ముక్తభారత్ పథకంలో భాగంగా పప్పులు, నెలకు వెయ్యిరూపాయలు చొప్పున ప్రభుత్వం వ్యాధిగ్రస్తుల బ్యాంకు ఖాతాలో చికిత్స పూర్తయ్యేంతవరకు నగదు జమచేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టిఓ కృష్ణయ్య, సీనియర్ ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్ ఆసింషరీఫ్, ఎస్‌టిఎల్ఎస్ శివప్రసాద్, హెల్త్ మినిస్టర్ ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవ పోస్టర్‌లను ఆవిష్కరించిన వైశ్యనేతలు

కావలి, మార్చి21 ప్రభాతవార్త పెనుగొండక్షేత్ర పీఠాధిపతి, పరమపూజ్య, శ్రీ పజ్ఞానంద సరస్వతి బాలస్వామీజి చేతులమీదుగా శ్రీ శ్రీనివాస కళ్యాణమహోత్సవం జరుగుతుందని కావలి ఆర్యవైశ్యనేతలు తెలిపారు. శుక్రవారం తటవర్తి కార్యాలయంలో ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరక్టర్ తటవర్తి వాసు, ఆర్యవైశ్యసంఘం మండల అధ్యక్షుడు తటవర్తి రమేష్‌లు మాట్లాడారు. 24వ తేది కావలి పట్టణంలోని బృందావనం హౌసింగ్ కాలని కళ్యాణమండపంలో సాయంత్రం 5:30 గంటలకు శ్రీ శ్రీనివాస కళ్యాణమహోత్సవం జరుగుతుందని తెలిపారు. గోవిందుని పాదసేవలో తెనాలినుండి తిరుమలవరకు పాదయాత్రగా వెళుతున్న పెనుగొండ పీఠాధిపతి బాలస్వామీజి మార్గమధ్యంలోని కావలి బృందావనం హౌసింగ్‌కాలనీకి వచ్చి శ్రీనివాస కళ్యాణం జరుపుతారన్నారు. కావలి పట్టణ ప్రజలు, వేంకటేశ్వరస్వామి భక్తులు ఈ మహోత్సవంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కావలి బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మొగళ్లపల్లి రాజ, ఆర్యవైశ్యసంఘం కావలి మండల కార్యదర్శి ఓరుగంటి రామకృష్ణ, ట్రెజరర్ కంచర్ల చక్రి, ఉపాధ్యక్షుడు ఓరుగుంటి సురేష్, ప్రోగ్రామ్ కన్వీనర్ వివి సునీల్, ఆర్యవైశ్య కమిటి సభ్యులు గాదంశెట్టి వంశి, పానుగంటి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

సైకిల్‌పై తిరుపతికి వెళుతున్న జనసైనికులకి ఆతిథ్యసత్కారం

కావలి, మార్చి21 ప్రభాతవార్త రాజమండ్రి నుండి తిరుపతికి సైకిల్‌పై వెళుతున్న జనసైనికుడు తాతా బాబురావుకు శుక్రవారం కావలిలో జనసేనపార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. కావలి జనసేనపార్టీ కార్యాలయంలో ఆయనను ఘనంగా సత్కరించి ఆతిథ్యాన్ని అందచేశారు. 11వ తేదీన రాజమండ్రిలో ఆయన సైకిల్‌యాత్ర ప్రారంభించారు. మార్గమధ్యంలోని కావలికి రావడంతో జనసేన నాయకులు స్వాగతం పలికారు. జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి అళహరి సుధాకర్ ఆదేశాలమేరకు జనసైనికులు తాతా బాబురావుకు ఘనసత్కారం లభించింది. కావలి నియోజకవర్గ ఐటి కోఆర్డినేటర్ పసుపులేటి బాలు, అగస్టీన్, సుంకర వినయ్, నాగేంద్రకళ్యాణ్, మండా శ్రీను, వీర మహిళలు కందుల లక్ష్మి కవిత, సాహితి, హెలెన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాపాయ స్థితిలో నిరుపేద చేజర్ల వెంకటేశ్వర్లు

దాతలు ఆదుకోవాలని బాధిత కుటుంబం

కావలి, మార్చి21 ప్రభాతవార్త కావలి మండలం రాజువారిచింతలపాలెంకు చెందిన పదవ తరగతి చదువుతున్న నిరుపేద చేజర్ల వెంకటేశ్వర్లు ఆర్థికపరిస్థితి సరిగాలేక రాత్రివేళల్లో గడ్డిచుట్టే మిషన్‌లో కూలీగా పనిచేస్తూ తీవ్ర ప్రమాదానికి గురయ్యాడు. ఈ ప్రమాదంలో చేయిమొత్తం మిషన్‌లో ఇరుక్కుని నుజునుజ్జు కావడంతో నెల్లూరుకు తరలించి మెరుగైన వైద్యంకోసం తమిళనాడులోని ఓ వైద్యశాలలో చికిత్స పొందుతున్నట్లు బాలుడి కుటుంబసభ్యులు తెలిపారని శ్రీ విజయదుర్గ ఆశ్రమపీఠాధిపతి పత్రి వీరబ్రహ్మేంద్రస్వామి తెలిపారు. జంగమకులానికి చెందిన పేద కుటుంబంలో ఈ విద్యార్థి జన్మించాడని స్వామీజి తెలిపారు. ఈ విద్యార్థి తల్లిదండ్రులు అత్యంత నిరుపేదలని, పనిచేసుకుంటే పూటగడవని పరిస్థితి అని తెలిపారు. ఆపదలో ఉన్న ఈ నిరుపేదకుటుంబానికి మానవత్వంతో ప్రతి ఒక్కరూ ఆర్థికసహాయంచేసి అండగా నిలవాలని రాజువారిచింతలపాలెం శ్రీ విజయదుర్గ ఆశ్రమ పీఠాధిపతి పత్రి వీరబ్రహ్మేంద్రస్వామి కోరారు. బాధితుడి కుటుంబసభ్యుల సెల్ నెంబరు 9494289586కు దాతలు ఫోన్‌చేసి ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నారు.

గీతాంజలిలో మెకానికల్ విభాగం అధ్యాపకులచే గ్రంథ ప్రచురణ

కోవూరు మార్చి 21 ప్రభాతవార్త కోవూరు మండలం గంగ గ్రామంలోని గీతాంజలి కళాశాలలో శుక్రవారం మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో మిషన్ డిజైనింగ్ అనే అంశంపై సిద్ధాంత గ్రంథంవిడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ సుబ్బారావు కార్యదర్శి ఎన్ సుధాకర్ రెడ్డిలు మాట్లాడుతూ తమ.అధ్యాపకు బృందం తమ సృజనాత్మక ప్రతిభతో మెకానికల్ అనే అంశం సంబంధించి మిషన్ డిజైనింగ్ పై సిద్ధాంత గ్రంథం విడుదల చేయడం అభినందియమని కొనియాడారు ఈ సందర్భంగా మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ పద్మ శ్రావ్య వై మురళీకృష్ణ లు మాట్లాడుతూ మ్యానుఫ్యాక్చరింగ్ ఇండస్ట్రీ వైద్య పరికరాల తయారీ మరియుఆటోమొబైల్ రంగంలో మిషన్ డిజైనింగ్ కీలకపాత్ర పోషిస్తుంది అన్నారు ఈ పుస్తకాన్ని ప్రచురించిన వారు ఢిల్లీకి చెందిన శిరో ఇంటర్నేషనల్ పబ్లిషర్ అని ఈ గ్రంథం అమెజాన్ ద్వారా శిరో అనే పేరుతో ఆన్లైన్లో లభ్యమవుతుందని ప్రిన్సిపాల్ డాక్టర్ కె సందీప్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి పి శ్రీనివాసులరెడ్డి కోశాధికారి వై విజయ శంకర్ రెడ్డి ఇతర విభాగాధిపతులు అధ్యాపకులు ఉన్నారు ఈ సందర్భంగా సిద్ధాంత గ్రంథ రచయితలను ప్రతి ఒక్కరూ ప్రత్యేకంగా అభినందించారు

రాయితీతో అదనపు లోడు క్రమబద్ధీకరించుకోండి

నెల్లూరు, మార్చి 21, ప్రభాతవార్త-వైద్యం యాభై శాతం రాయితీతో అదనపులోడును క్రమబద్ధీకరించుకోవచ్చని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ తెలిపారు. శనివారంనగరంలోని కోటమిట్టలో విద్యుత్ రెవెన్యూ కార్యాలయం నందు నెల్లూరు టౌన్ డివిజన్ అధికారులతో జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.విజయన్ డివిజన్ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ విద్యుత్ సేవలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాట్సప్ గవర్నెన్స్‌ను వినియోగదా రులు వినియోగించుకోవాలని తెలియజేశారు. సూర్యఘర్ సోలార్ పథకం ప్రయోజనాలు గురించి వినియోగదారులకు పూర్తి స్థాయిలో తెలియజేయాలని అధికారులకు సూచించారు. వినియోగదారులకు ఇచ్చే కరెంటు బిల్లు నందు సంబంధిత అసిస్టెంట్ ఇంజనీరు మొబైల్ నెంబరు ఉంటుంది. మీరు మీ మొబైల్‌లో సంబందిత ఏఈ నెం బరు, లైన్‌మ్యాన్ నెంబరులను ఫీడ్ చేసుకుని ఉండాలని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే సంబంధిత లైన్ మ్యాన్ లేదా ఏఈకి గాని ఫోన్ చేయాలని తెలిపారు. లేదా టోల్ ఫ్రీ నెంబరు 1912 కాల్ చేయవచ్చని తెలిపారు. ఎర్త్ అవర్ గ్లోబల్ ఉద్యమంలో భాగంగా శనివారం(నేడు) రాత్రి 8.30గంటల నుండి 9.30గం టల వరకు ఒక గంట పాటు అన్ని లైట్లను స్వచ్ఛందంగా ఆపివేస్తే ఎర్త్ అవర్ పాటించాలని జిల్లా ప్రజలను కోరడమైంది. లోఓల్టేజి ఉంటే అదనంగా ట్రాన్స్‌ఫార్మం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వేసవి కాలంలో విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉంటుంది. కావున ప్రజలకు నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని, సిబ్బంది పీక్ అవర్స్(సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 10గంటల) లో సబ్ స్టేషన్‌లో అం దుబాటులో ఉండాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలకు విద్యుత్ సర్ చార్జి రద్దు చేస్తున్నట్లు ఏపీ విద్యు త్ నియంత్రణ మండలి ప్రకటించిందని 2025 ఏప్రిల్ 17 లోపల ఈ సర్ ఛార్జి రద్దును ఉపయోగించుకుని ప్రభుత్వ కార్యాలయాలు బిల్లులు కట్టాలని తెలిపారు. సైబర్ నేరగాళ్ళు నుండి విద్యుత్ సిబ్బందికి ఫోన్ కాల్స్ వస్తున్నాయని, సిబ్బంది జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. సైబర్ నేరగాళ్ల వలలో సిబ్బంది పడకుండా జాగ్రత్త వహించలని వ్యక్తిగత విషయాలు తెలియజేయవద్దని, వారికి భయపడిఫోన్ పే ద్వారా గాని, గూగుల్ పే ద్వారా గాని డబ్బులు పంపడం చేయవద్దని తెలిపారు. ఈనెల 2024-25 ఆర్థిక సంవత్సరంకు చివరినెల కాబట్టి ఈ ఆర్థిక సంవత్సర రెవెన్యూ బకాయిలు యుద్ధ ప్రాతిపదికపై వసూళ్లు చేయాలని తెలి పారు. ఈ సమావేశంలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పి.మురళీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నెల్లూరు టౌన్ ఎం.శ్రీధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ కిరణ్, అశోక్, సునీల్, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్ బొబ్బిలి సురేఖ, ఆశాలత, అసిస్టెంట్ ఇంజనీర్స్ విజయ్, దామోదర్, లక్ష్మీ నారాయణ, సుధాకర్, నక్రల్ల, లక్ష్మీ బాయి, సూర్య గాంధీ, ముని శేఖర్, సురేషన, గోపాల్‌కృష్ణ, కృష్ణవేణి, విజయ్ కుమార్, ఆచారి, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ సూరయపాలెం పద్మజ పాల్గొన్నారు.

బాలాజీనగర్‌లో బీజేపీ ఆటో స్టాండ్

నెల్లూరు, మార్చి 21, ప్రభాతవార్త-వైద్యం నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలో బాలాజీ నగర్‌లోని పీటీజీ పెట్రోల్ బంకు సెంటర్ వద్ద బీజేఎం ఆటో స్టాండును భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు శిపారెడ్డి వంశీధర్‌రెడ్డి పూలమాల వేసి ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బాలాజీ నగర్ మండల అధ్యక్షులు మింగా కిరణ్‌కుమార్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రబోలు రాజేష్, మండల సీనియర్ నాయకులు జివిటి ప్రభాకర్ రాములు, పిట్టి మహేష్, ఆటో స్టాండ్ అధ్యక్షులు మణి, సుబ్రహ్మణ్యం, ఎం.సుబ్రహ్మణ్యం, సీనియర్ యూనియన్ నాయకులు సుబ్బారావు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ ఈ ఆటో స్టాండ్ ద్వారా ఆటో డ్రైవర్లకు మంచి సౌకర్యాలు కల్పించబడుతాయని వారి జీవనోపాధికి మద్దతు బీజేపీ ఎప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు.

నాపై ఆరోపణలు చేయడం హేమలతకు తగదు

తోటపల్లిగూడూరు, మార్చి 21, ప్రభాతవార్త నా దగ్గర గత ఎనిమిది నెలలుగా పీటి మాస్టర్‌గా ఉద్యోగం చేసి వ్యక్తిగత కారణాలతో బయటకు వెళ్తూ నాపై అసత్య ఆరోపణలు చేయడం తగదని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులం ప్రిన్సిపాల్ ఎస్తేరు అన్నారు. తోటపల్లిగూడూరు మండలంలోని కోడూరు పంచాయతీలో ఉన్న మహాలక్ష్మీపురం గ్రామం లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్తేరు శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఆమె మాట్లాడుతూ గురు కులం పాఠశాలలో గత ఎనిమిది నెలలుగా హేమలత పీఈటీ మాస్టర్‌గా ఉద్యోగం చేస్తున్నారు. అలాగే పీఈటి మౌనిక కూడా అందులోనే పని చేస్తున్నారు. అయితే వ్యక్తిగతంగా వారిద్దరూ ఏదో ఒక సమస్యపై అనునిత్యం గొడవలు పడుతూ ఉండేవారు. ఈ విషయమై ఎన్నోసార్లు వారిద్దరిని మందిలించి ఉద్యోగాలు చేసుకోమని చెప్పడం జరిగింది. అయితే 17వ తేదీ గురుకుల పాఠశాలకు డీసీఓ రావడం జరిగింది. డీసీఓ పాఠశాల ఆవరణం పరిశీలిస్తుండగా హేమలత డీసీఓ వద్దకు వెళ్లి ప్రిన్సిపాల్ అయిన ఎస్తేరు పై రిపోర్టు చేశారని ఆమెతెలిపారు. చేసిన రిపోర్టులో అన్ని అవస్థలు మాట్లాడి ఆమెను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేసిందని ఆమె చెప్పారు. అప్పుడే ఇవన్నీ పరిశీలించిన డీసీఓ పద్మజ గురుకులం పాఠశాలలో పీఈటీ మాస్టర్లుగా ఉన్న హేమలత, మౌనికలను నిలిచి వారి ఎదురుగుండానే ఉన్నతాధికారుల సలహా మేరకు వారిద్దరిని విధుల నుండి తొలగించి వారికి ఇచ్చిన క్వార్టర్స్‌ను కూడా ఖాళీ చేయించడం జరిగిందని ప్రిన్సిపాల్ తెలిపారు. అయితే అందులో నా ప్రమేయం ఉందని గురుకుల పాఠశాలలో ఏమి జరగకపోయినా హేమలత నాపై బురద చల్లినందుకు ప్రయత్నించిందని ఆమె చెప్పినవన్నీ అవాస్తవాలని ఆమె తెలిపారు.

హౌస్ మ్యాపింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలి

ఉదయగిరి, మార్చి 21, ప్రభా తవార్త మండల కేంద్రమైన ఉద యగిరి మండలంలో ఇప్పటి వర కు హౌస్ ఓల్డ్ సర్వే చేయించుకోని కుటుంబ సభ్యులు ఈనెల చివరి లోపు మ్యాపింగ్ చేయించు కోవాలని ఎంపీడీఓ అప్పాజీ శుక్ర వారం తెలిపారు. ఆయన ఈ సందర్భం గా మాట్లాడుతూ ఇప్పటి వరకు మం డలంలో 90శాతం హౌస్ ఓల్డ్ సర్వే పూర్తయిందని అన్నారు. మిగతా కుటుంబాల వారు త్వరితగతిన సర్వే చేయించుకోవాలన్నారు.

రెవెన్యూ సిబ్బంది సమయపాలన పాటించాలి

వింజమూరు, మార్చి21, ప్రభాతవార్త రెవెన్యూ సిబ్బంది సమయపాలన పాటించాలని తహశీల్దార్ హమీద్ తెలిపారు. శుక్రవారం స్థానిక కార్యాయలంలోఏర్పాటు చేసిన వీఆర్వోల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు.అలాగే పీజీఆర్ ఎస్ అరీజలను సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. అలాగే మండ లంలో ముఖ్యగా వింజమూరు పట్టణంలో ఎలాంటి ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం అనేటువంటిది సరైన మార్గం కాదని ముందుగానే ప్రభుత్వ భూములను గుర్తించి వాటి రక్షణకు కృషి చేయాలని అన్నారు. ఎక్కడా కూడా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా బాధ్యతగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ సుధాకర్, ఆర్ఐ ఇమ్రాన్ భాష, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

దుగ్గిశెట్టి కోటయ్య సేవలు స్ఫూర్తిదాయకం

కోవూరు, మార్చి 21 ప్రభాతవార్త : కోవూరులోని తాలూకా ఆఫీస్ ప్రాంతంలో ఉన్న దుగ్గిశెట్టి కోటయ్య వైస్ సత్రం ప్రాంతంలో శుక్రవారం దుగ్గిశెట్టి కోటయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు రామ్మూర్తి చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రంను జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి ప్రారం భించారు. మాట్లాడుతూ రవాణా సౌకర్యాలు సరిగా లేని రోజుల్లో బాటసారులు సేద దీరడం కోసం దుగ్గిశెట్టి కోటయ్య ఈ సత్రాలను నిర్మించి ఈ సత్రంకు ఉన్న ఆస్తుల వలన వచ్చే ఆదాయాన్ని వైశ్య విద్యార్థులు చదువు కోసం ఉపయోగించాలని అప్పట్లోనే ఆయన సంకల్పించారన్నారు. ఆయన వారసుడు రామ్మూర్తి సత్రం బాధ్యతను తీసుకున్న తర్వాత గత 11 సంవత్సరాలుగా దేవాదాయ శాఖ సహకారంతో అనేక సేవా కార్యక్రమాలను చేపడుతూనే ఉన్నారన్నారు. ప్రతి సంవత్సరం వేసవి కాలంలో చలివేంద్రం ఏర్పాటు చేయడమే కాకుండా పేద వైశ్య విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇస్తూ వారు చదువుకునేందుకు సహాయం చేస్తూనే ఉన్నారన్నారు. దుగ్గి శెట్టి కోటయ్య ఏ ఆశయంతో సత్రం ఏర్పాటు చేశారో.. ఆ ఆశయ సాధనకు కృషి చేస్తున్న రామ్మూర్తిని ఈ సందర్భంగా అభినందిస్తున్నామన్నారు. అనంతరం మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించి అందరికీ అందజేశారు. న్యాయవాది ఎం. రవీంద్ర, సమాచార హక్కు జిల్లా అధ్యక్షుడు టి. విజయకుమార్, నేతలు సత్యనారాయణరెడ్డి, నరసింహ, మురళీకృష్ణారెడ్డి, అశోక్, తదితరులు ఉన్నారు.

వాటర్ ప్లాంట్‌కి బోరు వేసేందుకు శంకుస్థాపన

వరికుంటపాడు, మార్చి 21, ప్రభాతవార్త దక్కనూరు ఎస్సీ కాలనీలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సౌజన్యంతో మంజూరు చేసిన వాటర్ ప్లాంట్‌కు బోరువేసే కార్యక్ర మానికి మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్‌రావు జడ్పీటీసీనాగేంద్ర,మాజీ కన్వీనర్ వెంకయ్య,తెలుగుయువత అధ్యక్షులు ముజ్జే లక్ష్మీనారాయణ, ఎస్సీ సెల్ నాయకులు లాభాను, సుకుమార్, గ్రామస్తులు హరిశ్చంద్ర ప్రసాద్, మనోజ్ కుమార్, వివేకానంద, తెల్లయ్య,మాల్యాద్రి,మాలకొండయ్య, సుబ్బారావు, మహేష్, అశోక్, గిరి ప్రతాప్, మహేంద్ర, నరసయ్య, కాలనీ వాసులు ప్రసాదు, ఏభు, ఏసుదాసు, రాంప్రసాద్, పుల్లయ్య, సుధాకర్, రమేష్, దానియేలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు. అనేక చోట్ల అవసరం ఉన్నప్పటికి దక్కనూరు ఎస్సీ కాలనీకి ఉన్న అత్యవసర పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని మొదటి విడతలోనే వాటర్ ప్లాంట్‌ను మాకు మంజూరు చేసిన ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, మండల పార్టీ కన్వీనర్ చంద్ర మధుసూదన్‌రావు, జడ్పీటీసీ సభ్యులు రావెళ్ల నాగేంద్రతో పాటు సహకరించిన మండల నాయకులు అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

తెలుగు ఉగాది క్యాలెండర్ ఆవిష్కరణ

వింజమూరు, మార్చి21, ప్రభాతవార్త వింజమూరు త్రైత సిద్దాంతం వారి శ్రీ విశ్వవసు నామ సంవత్సర త్రైత శంక 47 సంవత్సరం తెలుగు ఉగాది క్యాలెండర్ ఆవిష్కరిం చారు. శుక్రవారం వింజమూరు పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలలో సచివా లయాలలో బ్యాంకులు, రిజస్టర్ కార్యాలయంలో హాస్పిటల్స్‌లో వ్యాపారస్తులకు క్యాలండర్లను అందజేశారు. పవిత్ర సిద్దాంతం ప్రబోధ సేవా సమితి కమిటీ అధ్యక్షులు ప్రసాద్ మాట్లాడుతూ త్రిమత ఏకైక గురువు, ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి, శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు స్వామివారు రచించిన ఈ జ్ఞాన తెలుగు కాలసూచికలో ఎన్నో భగవద్గీత వచనాలను జోడించి ప్రతి ఒక్కరికి సరళమైన భాషలో అర్థం అయ్యే విధంగా రూపొందించడం జరిగిందన్నారు. ఈ కాలసూచికలో ఇంకా చాలా విశేషాల్లో భాగంగా దేవాలయం సంప్రదాయాల్లో ఆత్మజ్ఞానం, తెలుగు పండుగల విశిష్టత, తెలుగు నెలల విశిష్టత, త్రైత సిద్దాంతం భగవద్గీత శ్లోకముల సారంతో పాటు ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉన్న భగవద్గీత యొక్క సారాంశం ఇందులో పొందుపరిచారన్నారు. తెలుగు నెలలు అనుసరించుటకు వీలుగా తెలుగు తిథులలో ఆంగ్ల తేదీలను పొందుపరిచి తయారు చేసిన ఇటువంటి గొప్ప కాలసూచికను అందించడం ప్రజలందరూ హర్షించదగ్గ విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్దాంత- ప్రబోధ సేవా సమితి దుత్తలూరు అధ్యక్షులు, సభ్యులు జి.ప్రసాద్, జి.సుధాకర్, జి.పెంచల రత్నం, బి.మాలకొండారెడ్డి, వై.మహేంద్ర, వి.కొండలరావు, కే.వెంకట సుబ్బయ్య, జి.రమ్యశ్రీ, డి.రమణారెడ్డి, సీహెచ్ మధుసూదన్‌రావులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బంది పెట్టకుండా ధాన్యం కొనుగోలు చేయండి

బిట్రగుంట మార్చి 21 ప్రభాతవార్త మండలంలోని రైతులను మిల్లర్లు ఇబ్బందులు పెట్టకుండా ధాన్యం కొనుగోలు చేయాలని మండల తహసీల్దార్ సురేష్ కుమార్ ఆదేశించారు. చెంచులక్ష్మీపురం లోని రైస్ మిల్లును, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరితగతిన కొనుగోలు చేయాలని, రైతులు కూడా కోతకోసేటప్పుడు ముందస్తు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం రైతుల ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు.

వృద్ధులు ఆరోగ్య విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి

కోవూరు, మార్చి 21 ప్రభాతవార్త : కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న లక్ష్మీపార్వతి వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు ఎన్‌పీహెచ్‌సీఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇర్ఫాన్ పర్యవేక్షణలో వృద్ధులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. మాట్లాడుతూ వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులు మందుల వాడకంలో నిర్లక్ష్యం చూపకుండా క్రమం తప్పకుండా మందులు వాడుకోవాలన్నారు. ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడే వారు ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం చేయరాదన్నారు.ఈ శిబిరంలో కావలి ఏరియా ఆసుపత్రికి చెందిన వైద్యులు డాక్టర్ క్రాంతి రోహిత్, డాక్టర్ టి. మాధవిలత, డాక్టర్ కె. శోభారాణి, డాక్టర్ పి. హిమబిందు, డాక్టర్ ఎన్. ప్రణయ్ కుమార్ , డాక్టర్ రేవతి పాల్గొ

ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపిన దామరమడుగు ప్రజలు

బుచ్చి మార్చి 21 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం దామరమడుగు గ్రామంలోని ఆర్ఆర్‌నగర్ గుంటకట్ట ప్రాంతానికి చెందిన 100 మందిపైగా ముస్లిం మహిళలు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్ఆర్‌నగర్,గుంట కట్ట ప్రాంతానికి చెందిన దాదాపు 7 వందల మంది రేషన్‌కార్డులు కలిగి ఉన్నా అలాట్మెంట్ లేదన్న కారణంగా గత మూడేళ్ళుగా రేషన్ బియ్యానికి నోచుకోలేదు. అర్హులైన తమకు బియ్యం తదితర నిత్యావసరాలు అందివ్వాలని అధికారులు,ప్రజా ప్రతినిధులు చుట్టు తిరిగినా సమస్య పరిష్కారం కాకపోగా అలాట్మెంట్ లేదన్న సమాదనమే వచ్చింది.విసిగి వేజారన ఆర్ఆర్‌నగర్ ,గుంట కట్ట వాసులు స్థానిక నాయకులు జగదీష్ ద్వారా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి సంప్రదించారు. ఎమ్మెల్యేఆదేశాలతో రంగంలోకి దిగిన అధికారులు మూడేళ్ళుగా ప్రభుత్వ చౌక ధరలు దుకాణాల ద్వారా నిత్యావసరాలు నోచుకోని దాదాపు 7 వందల మందికి బియ్యం సరఫరాకు చర్యలు తీసుకున్నారు. దామరమడుగు టిడిపి నాయకులు జగదీష్ ఆధ్వర్యంలో తమ సమస్యను పరిష్కారం చూపించిన దామరమడుగు ఆర్ఆర్ నగర్ గుంట కట్ట ప్రాంత వాసులు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపినాయకులు జెట్టి రాజగోపాల్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, కెవి.శేషయ్య, మైనార్టీనాయకులు రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

కారు- పుచ్చకాయాల మిని లారీ ఢీ

సంగం మార్చి 21 ప్రభాతవార్త సంగం మండలం ముంబాయి రహదారి సమీపంలో జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. నెల్లూరు వైపు పుచ్చకాయాల లోడుతో వెళుతున్న మినివ్యాను సంగం వైపు వస్తున్న కారు ఢీకొనగా కారు ముందుబాగం నుజ్జునుజ్జు అయింది.కారులో ప్రయాణిస్తున్న ఇద్దరికి స్వల్పగాయాలు కాగా వారిని ఆత్మకూరు వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్కైమార్షల్ ఆర్ట్స్ విజేతలను అభినందించిన చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ

బుచ్చి మార్చి 21 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాలెం శ్రీ చైతన్య స్కూల్‌లో విద్యార్థులను చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ అభినందించారు. మార్చి 12వ తేది నెల్లూరు టౌన్ హాల్ నందు స్కై మార్షల్ రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లో అండర్ 10 అండర్ 12 విభాగాల్లో అసాదరణ ప్రతిభ చూపి స్కైమార్షల్ ఆర్ట్స్‌లో గోల్డ్ మెడల్ సాధించిన బుచ్చిరెడ్డిపాళెం శ్రీ చైతన్య విద్యార్థులను ఆమె అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు విద్యార్థులు కేవలం చదువుకే అంకితం కాకుండా క్రీడలలో కూడా రాణించాలని అలా వచ్చినప్పుడు వారిలో ఆత్మస్థైర్యం పెరుగుతుందని అన్నారు స్కై మార్షల్ ఆర్ట్స్ టోర్నమెంట్లు 27 మంది బాల బాలికలు పోల్గొంటే అందులో 8 మంది విద్యార్థులు గోల్డ్‌మెడల్ సాధించడం పట్ల చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, కమీషనర్ బాలకృష్ణా విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు స్కై మార్షల్ ఆర్ట్స్ నేర్పించిన ఇబ్రహీంను వారు అభినందించారు.ఈ సందర్భంగా గురువు ఇబ్రహీం మాట్లాడుతు తనను ప్రోత్సహిస్తున్న శ్రీచైతన్య ఏజిఎం కొండారెడ్డికి , ప్రిన్సిఫల్ రామాంజనేయులకు , ఢీన్ శ్రీను, శ్రీ చైతన్య ఇన్‌ఛార్జీ రాధాకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, రహమత్‌బాషా, రాచూరు సత్యనారాయణ, కత్తి నాగరాజు పాల్గొన్నారు.

రాజకీయ అపర చాణిక్యుడు యర్రంరెడ్డి

బుచ్చి మార్చి 21 ప్రభాతవార్త రాజకీయాలలో శాశ్వత శత్రుత్వం ఉండదు... శాశ్విత మిత్రుత్వం ఉండదు. సీనియర్ తెలుగుదేశం నాయకులు యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి రాజకీయాలలో అపర చాణిక్యుడని చెప్పవచ్చు. ప్రతి అంశాన్ని ఎంతో జాగ్రత్తగా తనకు అనుకూలంగా మలచుకోవడంలో ఆయన దిట్ట అని చెప్ప వచ్చు . మొదటి నుండి మండలంలో తన కంటు ఒక బలమైన వర్గాన్ని తయారు చేసుకోని కాపాడుకుంటు వస్తున్నాడు యర్రంరెడ్డి. గతంలో ఆయన తెలుగుదేశం పార్టీలో ఉండి ప్రతి పక్షాలకు చెమట పట్టించాడు. కోవూరు నియోజకర్గంలో పార్టీకి ఎవ్వరు లేని సమయంలో అంతా తానై చంద్రబాబునాయుడు మన్ననలు పొందారు. కోవూరు నియోజకర్గం అభ్యర్థిగా కూడా ఎర్రంరెడ్డే అన్న ప్రచారం జరిగింది. అయితే కొన్ని కారణాల వల్ల ఆయన తప్పుకొని పోలంరెడ్డికి సీటు ఇచ్చారు.2019లో తెలుగుదేశం పార్టీ ఓడిపోయిన తరువాత వైసిపిలో చేరారు.కొంతకాల యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, సూరా శ్రీనివాసులురెడ్డి గురు శిష్యుల పాత్ర పోషించారు. తరువాత కాలంలో ఇద్దరి మధ్య విబేదాలు వచ్చాయి, పార్టీలో రెండు వర్గాలు తయారు అయ్యాయి. కొద్ది రోజులు సూరా శ్రీనివాసులురెడ్డి వైసిపికి దూరమైయ్యాడు. పోలంరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరాడు. తరువాత వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేరు ఖరారు కాగా యర్రంరెడ్డి కూడా టిడిపి తీర్థ పుచ్చుకున్నారు. అయితే యర్రంరెడ్డి,సూరా మధ్య విబేదాలు మాత్రం అలాగే ఉన్నాయి. గత నాలుగు రోజుల క్రితం యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డికి నెల్లూరు డిప్యూటి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్‌కి స్వల్ప వివాదం ఏర్పడింది. ఈవిషయంపై విలేఖర్ల సమావేశంపెట్టిన యర్రంరెడ్డితనకు రూపకుమార్‌కి ఎటువంటి విబేదాలు లేవని " టీకప్పులో గాలి వాన లాంటి " విషయాన్ని సోషల్ మీడియా పెద్దది చేసిందని వివరణ ఇచ్చారు.ఆ సమయంలోనే మండలంలో తన తరువాత సూరాకి బలం ఉందంటు వ్యాఖ్యానించడం మండలంలో సర్వత్రా చర్చీన్యాంశం అయింది. అసలు గోవర్ధన్‌రెడ్డి ప్యూవహం ఎంటి అంటు ఆసక్తికంగా చర్చించుకుంటున్నారు.నిన్న మొన్నటి వరకు ఎడమొఖం,పెడమొఖంగా ఉన్న యర్రంరెడ్డి ,సూరాలు ఇప్పుడు ఒకటి అయ్యారా ! అని సర్వత్రా చర్చించుకుంటున్నారు. దానికి తోడు యర్రంరెడ్డి వారంలో రెండు రోజులు మండలానికి కేటాయిస్తానని, ఎమ్మేల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కోసం పనిచేస్తానని చెప్పడం ఆసక్తికంగా ఉంది. అలాగే రానున్న స్థానిక ఎన్నికలలో మండలంలో టిడిపి విజయకేతనం ఎగుర వేస్తామని చెప్పడం నాయకులకు అంతు చిక్కడం లేదు. కొసమెరుపు ఏందంటే మరి కొద్ది రోజులలో మండల పెత్తనం మొత్తం యర్రంరెడ్డికి ఇస్తారని ఇకపై పరాయి పాలన ఉండదని కొంతమంది నాయకులు అంటున్నారు. ఏది ఏమైనాప్పటికి యర్రంరెడ్డి రాజకీయాలలో అపరచాణిక్యుడని చెప్పవచ్చు.

బాధితులపైనే కేసు నమోదు

చేజర్ల మార్చి 21 ప్రభాతవార్త న్యాయం చేసి బాధితులకు అండగా నిలవాల్సిన పోలీసులు బాధితులపైనే కేసులు నమోదు చేసి సరికొత్త వివాదానికి తెరలేపిన సంఘటన చేజర్ల మండలం కొలపనాయుడు పల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తుల వివరాలు ఇలా వున్నాయి. కొలపనాయుడు పల్లి గ్రామంలో దాదిబత్తిన పెంచలరెడ్డికి ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె సంతానం పెద్దకుమారుడు దాదిబత్తిన ఈశ్వర్‌రెడ్డి,రెండో వకుమారుడు దాదిబత్తిన శివశంకర్‌రెడ్డి,కుమార్తె మృతి చెందింది. ఆమెకు ఒక బాబు ఉన్నాడు. అతనిపేరు భూసుపల్లి జితేంద్రనాద్‌రెడ్డి తల్లి దండ్రులు చిన్నప్పుడే మృతి చెందడంతో వారి తాత పెంచలరెడ్డి దగ్గరే ఉంటున్నాడు. పెంచలరెడ్డి ప్రతి ఉన్న సమయంలోనే ఆస్తి పంపకాలు చేయడం జరిగింది.పెద్దకుమారుడు ఈశ్వర్‌రెడ్డి కన్నా చిన్నకుమారుడు శివశంకర్‌రెడ్డికి ఎక్కు వగానే ఆస్తి ఇచ్చినట్లు సమాచారం . సర్వే నెంబర్ 543లో 8 ఎకరాల భూమిని వారి కూతరు బిడ్డ జితేంద్రనాద్‌రెడ్డి రిజిష్టర్ చేశారు. రెవిన్యూ రికార్డుల ప్రకారం అతని పేరు మీదనే ఈ భూమి ఉంది. ఈ భూమి పై జితేంద్రనాద్‌రెడ్డి ,శివశంకర్‌రెడ్డి నుండి వివాదం నెలకొని ఉంది.బుదవారం శివశంకర్‌రెడ్డి దాదే బత్తిన ఈశ్వర్‌రెడ్డి,జితేంద్రనాద్‌రెడ్డి సంబందించిన మూడు బైకులు, ఒక ట్రాక్టర్‌ని, శివశంకర్‌రెడ్డి ట్రాక్టర్‌తో తొక్కించి 5 లక్షలు పైగా ఆస్తినష్టం కలిగించారు.దీనిపై పిర్యాదు చేసినా పోలీసులు కేసు నమోదు చేయలేదని బాదితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా తమపైనే కేసు నమోదు చేశారని బాధితులు వాపోతున్నారు. జిల్లా స్థాయి అధికారులు స్పందించి విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని బాదితులు వాపోతున్నారు.

మా భూములు మా ఆధీనంలోనే వున్నాయి

కోవూరు, మార్చి 21 ప్రభాతవార్త :జంగిల్ క్లియరెన్స్, నీటి వసతి కల్పించాలని ఎమ్మెల్యేకు మొర పెట్టుకున్న ఊటుకూరు కంచర పాళెం ఎస్సీలు స్పందించిన ఎమ్మెల్యే ప్ర శాంతిరెడ్డి విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఆదుకుంటామని హామి.నాటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో 2018 లో తమకిచ్చిన భూములకు సాగునీటి వసతి కల్పించాలని విడవలూరు మండలం ఊటుకూరు, కంచెరపాలెం ఎస్సి రైతులు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డితో మొర పెట్టుకున్నారు. (ల్యాండ్ పర్చస్ స్కీమ్) లిశీళీ ద్వారా భూములు పొందిన 91 మంది లబ్ధిదారులు నెల్లూరు లోని ఆమె నివాసానికి చేరుకొని కంప చెట్లతో అడవిని తలపిస్తున్న తమ భూమిలో జంగిల్ క్లియరెన్స్‌తో పాటు బోర్ల ద్వారా సాగు నీటి వసతి కల్పించాలని ఆదుకోవాలని మనవి చేశారు. కనీస వసతులు కల్పిస్తే సాగు చేసుకుంటామని ఎన్ని సార్లు విన్నవించుకున్నా గత ప్రభుత్వ హయాంలో అధికారులు పట్టించుకోక పోవడంతో నిరుపయోగంగా వదిలేశామన్నారు. భూమి తాలూకు బకాయిలకు సంబంధించి 91 లబ్దిదారులకు ఎస్సి కార్పొరేషన్ నోటీసులు ఇస్తున్నా బకాయిలు చెల్లించలేని నిస్సహాయ స్థితిలో వున్నామన్నారు.సాగు చేసుకునేందుకు వీలుగా మోలిక సదుపాయాలు కల్పిస్తే ఆ భూమిని సాగు చేసు కుంటూ ఎస్సి కార్పొరేషన్ రుణాలు చెల్లిం చేస్తామన్నారు. ఎస్సి రైతుల సమస్యలు విని వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి బీడుపడ్డ ఊటు కూరు ,కంచరపాళెం ఎస్సి రైతుల భూములకు హద్దులు చూపించాలని ఆదేశించారు. అలాగే విపిఆర్ ఫౌండేషన్ ద్వారా జంగిల్ క్లియరెన్స్ చేయిస్తామని హామీ యిచ్చారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆదేశాలతో విడవలూరు తహసీల్దార్ చంద్రశేఖర్ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని వాసానికి చేరుకున్నారు. ఏప్రియల్ మొదటివారం లోపు జంగిల్ క్లియరెన్స్ చేసి ఊటుకూరు, కంచెరపాలెం భూ లబ్దిదారులకు హద్దులు చూపించాలని ఆదే శించారు. ఏళ్ళ తరబడి అపరిష్కృతంగా వున్న తమసాగు భూమి సమస్యకు సానుకూల పరిష్కారం చూపి ఆదుకున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి LPS లబ్దిదారులు కృతజ్ఞతలు తెలియచేసారు.

మాజీ మంత్రి కాకాణితో వీరి చలపతిరావు భేటీ

కోవూరు, మార్చి 21 ప్రభాతవార్త : నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని శుక్రవారం వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి , మాజీ డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన పలు పరిణామాలు, కీలక అంశాలపై చర్చించినట్లు సమాచారం

ప్రశాంతమ్మా.. అసత్య ప్రచారాలు చేయొద్దు

జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్ డి. నిరంజన్‌బాబురెడ్డి

కోవూరు, మార్చి 21 ప్రభాతవార్త : కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గురువారం అసెంబ్లీలో కోవూరు షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి మాట్లాడిన పలు విషయాల్లో అసత్య ప్రచారాలు ఉన్నాయని జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్ డి. నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. కోవూరులోని వైసీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోవూరు షుగర్ ఫ్యాక్టరీ మూత పడేందుకు తెలుగుదేశం పార్టీయే ప్రధాన కారణమన్నారు. దానిని వక్రీకరించి మాజీ మంత్రి ప్రసన్నకుమార్‌రెడ్డి కార్మికుల ఉద్యోగులకు రావాల్సి బకాయిల విషయంలో కమిషన్ అడుగుతున్నారని చెప్పడం మంచి పద్ధతి కాదన్నారు. కమిషన్లు ప్రభుత్వం ఇస్తుందా..లేక కార్మికులు ఇస్తారా అనే విషయాన్ని ప్రస్తుత ఎమ్మెల్యే తెలుసుకోవాలన్నారు. ప్రస్తుతం కార్మికులకు ఇవ్వాల్సిన బాకాయిలు 2014 నుంచి 2019 వరకు ఉన్నా యని ప్రస్తుతం అది 20 కోట్ల 30 లక్షలకు చేరుకుందన్నారు. కేవలం బురదజల్లే ప్రయత్నమే తప్ప అసెంబ్లీలో ఎమ్మెల్యే మాట్లాడిన ప్రతి మాట అర్థరహితమన్నారు. గతంలో ప్రసన్నకుమార్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కోవూరు షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించిన విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్రీమెన్ కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వచ్చిన ఈ త్రీమెన్ కమిటీలో మంచి సాంకేతిక నైపుణ్యం గల వారు ఉన్నారని, వారు ఒకటికి రెండు సార్లు పరిశీలించి ఈ షుగర్ ఫ్యాక్టరీ ఇక క్రషింగ్‌కు ఉపయోగపడదని తేల్చి చెప్పేశారు. రైతులతో కూడా ఈ కమిటీ సభ్యులు మాట్లాడి వారి అభిప్రాయాలు కూడా తీసుకున్నారన్నారు. గతంలో జాతీయ స్థాయిలో అవార్డు తీసుకున్న ఈ పంఛధార కర్మాగారం ప్రస్తుతం ఈ స్థితికి రావడానికి ప్రధాన కారణం తెలుగుదేశం పార్టీయే అన్నారు. ఆ విషయం తెలుసుకోకుండా కేవలం మాజీ మంత్రి ప్రసన్నకుమార్‌రెడ్డిపై బురదజల్లేలా ఏదో విధంగా మాట్లాడడం సరైనది కాదన్నారు. ఇప్పటికైనా కోవూరు షుగర్‌ఫ్యాక్టరీకి సంబంధించి పూర్తిస్థాయిలో వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు హితవు చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో కార్మికులకు ఉద్యోగులకు బకాయిలు చెల్లించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారని, తీరా నిధులు విడుదల చేసే సమయంలో ఎలక్షన్ కోడ్ రావడంతో ఆగిపోయాయని ఈ విషయాన్ని ప్రస్తుత ఎమ్మెల్యే తెలుసుకుంటే మంచిదన్నారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇప్పటికైనా ఆమె మాట్లాడే సమయంలో వాస్తవాలు మాట్లాడాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ సబ్యురాలు శ్రీలత, నేతలు ప్రసాద్, తదితరులు ఉన్నారు.

సిఆర్‌సిలో అంతర్జాతీయ డౌన్ సీన్ డే కార్యక్రమం

వెంకటాచలం,మార్చి 21,ప్రభాతవార్త: ఈరోజు సంయుక్త ప్రాంతీయ కేంద్రం సిఆర్‌సి నెల్లూరు నందు అంతర్జాతీయ డౌన్ సీన్ డే కార్యక్రమంలో భాగంగా ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅ తి థిగా శ్రీమతి డాక్టర్ ఉషాకిరణ్ అసిస్టెంట్ కమిషనర్ సిజిఎస్టి నెల్లూరు గారు విచ్చేయడం జరిగింది ఈ కార్య క్రమంలో భాగంగా సంయుక్త ప్రాంతీయ కేంద్రం నెల్లూరు డైరెక్టర్ పి మనోజ్‌కుమార్ ఎస్‌పి మాట్లాడుతూ డవ్న్ సెంట్రల్ గురించి అవగాహన పెంచడానికి,డౌన్ సిండ్రోమ్ ఉన్న వ్యక్తుల హక్కులు, చేరికను ప్రోత్సహించడానికి ప్రపంచ వ్యాప్తంగా మార్చి 21 2025న ప్రపంచ టౌన్ సెంట్రల్ దినోత్సవం జరుపుకుంటారు, ఈరోజు డౌన్ సిండ్రోమ్ ఉన్న వ్యక్తులు వారి న్యాయవాదుల వాదనలు వినడానికి,జన్యుపరమైన పరిస్థితి గురించి ప్రజల్లో అవగాహనను ప్రోత్స హించడానికి ఒక వేదికగా పనిచేస్తుంది ఐక్యరాజ్యసమితి 2011లో మార్చి 21 ప్రపంచ డౌన్ గా దినోత్సవం గా ప్రకటించింది మొదటి సారిగా 2012లో ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకోవడం జరిగిందని తెలి య జేశారు వీరిలో కూడా చాలా వరకు సకలాంగుల్లాగానే ప్రవర్తించేటువంటి శక్తి సామర్థ్యాలు ఉంటాయని వా రిని సరైనటువంటి తీరుగా మనం శిక్షణలో నిష్ణాతులను చేయాలని చెప్పడం జరిగింది. అలాగే ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి శ్రీమతి డాక్టర్ ఉషా కిరణ్ ఐఆర్ ఎస్ అసిస్టెంట్ కమిషనర్ సిజి ఎస్‌టి నెల్లూరు గారు నేను సిఆర్సికి రావడం చాలా ఆనందంగా ఉందని ఈ రోజు ముఖ్యంగా డౌన్ సిం డ్రోమ్ వ్యక్తుల యొక్క ప్రత్యేక దినోత్సవం ఉత్సవాల్లో భాగంగా పాల్గొనడం చాలా సంతోషాన్నిస్తుందని ఈ యొక్క సంవత్సరం థీమ్ మనం లేకుండా నిర్ణయం లేదు అనే థీమ్ డౌన్ సిండ్రోమ్ ఉన్న వ్యక్తుల జీవితాలను ప్రభావితం చేసే నిర్ణయాల్లో వారిని పాల్గొనేలా చేయడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబు తుందని సిఆర్‌సిలో జరిగే ఎటువంటి అవగాహన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు,సహాయ ఉపకరణాల పంపిణీ గురించి తెలుసుకొని నాకు చాలా సంతోషం వేస్తుందని ఈ యొక్క కార్యక్రమాలను ప్రతి ఒక్కరికి అవగాహన పెంచుటలో ముఖ్య భూమిక పోషిస్తుందని నా వంతు సహాయంగా సిఆర్‌సి యొక్క సేవలను విస్తరించడంలో దివ్యాంగులకు కావలసినటువంటి సహాయ సహకారములను అందిస్తానని తెలియజేయడం జరిగింది.ఈరోజు ప్రత్యేకంగా నిర్వహించినటువంటి కార్యక్రమంలో బాలబాలికలు సాంస్క్ృతిక కార్యక్రమాల్లో చాలా ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది మరియు పాల్గొన్న వారికి బహుమతుల ప్రధానం కూడా అందజేయడం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ శ్రీ రాయపరెడ్డి అసిస్టెంట్ ప్రొఫెసర్ స్పెషలికేషన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి విన్ ప్రదీప్ గార్లు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఆర్‌సి నెల్లూరు బెనిఫిషరీస్ ట్రైనింగ్ తల్లిదండ్రులు, సిఆర్సిసి సిబ్బంది పత్రిక ప్రతినిధులు మరియు ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది

భవన నిర్మాణ వ్యర్థాలు రోడ్లపై ఉండకూడదు

నెల్లూరు కార్పొరేషన్,మార్చి 21 ప్రభాతవార్త: నెల్లూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ వై.ఓ. నందన్ టౌన్ ప్లానింగ్ విభాగముతో కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సమీక్ష సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో నగరంలోని అన్ని డివిజన్లలో భవన నిర్మాణ వ్యర్థాలను రోడ్లపై అడ్డుగా ఉంచకుండా తొలగించవలసినదిగా ఆదేశించారు. అలాగే ఇంకనూ ఇవ్వవలసిన ఛార్జ్ షీట్లు పూర్తి చేయాలని, ఎమ్ఎస్ఎమ్ ఈ సర్వేను పూర్తిచేయవలసినదిగా ఆదేశించారు. మీటింగ్ అనంతరం వార్డ్ సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు అందరికీ టౌన్ ప్లానింగ్ సంబంధించిన డైరీలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ పద్మజ ఏ.సీ.పి. లు వేణు ప్రకాష్, సూపరెన్ టెండెంట్ పద్మ, సిబ్బంది, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణను

నెల్లూరు కార్పొరేషన్,మార్చి 21 ప్రభాతవార్త:నెల్లూరు నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగం సీసీ కెమెరాల ద్వారా జరుగుతున్న పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణను ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య శుక్రవారం పరిశీలించారు. వివిధ డివిజన్లలో అవసరమైన పారిశుధ్య నిర్వహణ పనులను సంబంధిత శానిటేషన్ అధికారులకు వివరించి వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం స్థానిక పొదలకూరు రోడ్డు డైకాస్ రోడ్డు కొత్తూరు తదితర ప్రాంతాలలో వీధి వ్యాపారులు తోపుడుబండ్ల వ్యాపారులతో ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడారు. వస్తువుల విక్రయాలలో సింగల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించినట్లు వారికి తెలియజేశారు. తమ వ్యాపారాలకు సంబంధించిన ఎలాంటి వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో రోడ్లపై వేయరాదని అవగాహన కల్పించారు. బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు వేసే వారిని గుర్తించి జరిమానాలు విధించేలా చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగా ఫ్లోర్ పాయింట్లు, గార్బేజ్ పాయింట్లుగా ఉన్న వివిధ ప్రాంతాలలో సిసి కెమెరాలు ఏర్పాటుచేసి పర్యవేక్షిస్తున్నట్లు డాక్టర్ తెలియజేశారు.

దళారులను నమ్మి మోసపోవద్దు : ప్రత్యేకాధికారి

మనుబోలు మార్చి 21 ప్రభాతవార్త మండల వ్యాప్తంగా రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని న ప్రత్యేకాధికారి ఎంవి సుబ్బారెడ్డి సూచించారు.శుక్రవారం ఆయన స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఉన్న తాధికారులు,వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతు ప్రభుత్వం గిట్టుబాటు ధర 19720 రూపాయాలు నిర్ణయించిందని అంతకంటే తక్కువగా ఏ రైతు కూడా తమ ధాన్యాన్ని విక్రయించ వద్దని పేర్కున్నారు. తేమ శాతం 17 శాతం ఉన్న దాన్ని ప్రభుత్వ కొనుగోలు చేస్తుందని పేర్కున్నారు. మనుబోలు మండలానికి మూడు మిల్లులన్ని అనుసంధానం చేసి ఉన్నాయని తెలిపారు. అదే విధంగా 13 ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసి ఉన్నాయని పేర్కున్నారు. రైతులుకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ఎట్టి పరిస్థితులలో ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే తక్కువ ధాన్యాన్ని విక్రయించవద్దని సూచించారు.ఈ సమావేశంలో తహసిల్దారు సుబ్బయ్య, ఏడి నాయక్ ఏవో జహీర్‌భాషా తదితరులు పాల్గొన్నారు.

ఏపి జేఏసి జిల్లా నేతలు హర్షం వ్యక్తం

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 21, ప్రభాతవార్త ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్లకు రావలసిన బకాయిలు విడుదల గురించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్థిక శాఖను ఆదేశించడం పట్ల ఏపి జే ఏసి నేతలు నెల్లూరు జిల్లా నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఏపిజిఎల్ఐ, జిపిఎఫ్‌ల కింద 6200 కోట్లను విడుదల చేసినందులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంకా మిగిలిన అంశాలు పైన కూడా ప్రభుత్వం సానుకూలంగా ఉందని రాష్ట్ర జేఏసి నాయకులు తెలిపారని నెల్లూరు జిల్లా జేఏసి చైర్మన్ మన్నేపల్లి పెంచలరావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి జి రామకృష్ణ అసోసియేట్ అధ్యక్షులు ఆంజనేయవర్మ నాయకులు,ఎల్ పెంచలయ్య, ప్రసాద్ రెడ్డి,కరుణమ్మ సతీష్‌బాబు, కిరణ్,రాజేంద్ర, ప్రసాద్, విజయ కుమార్, కృష్ణకుమార్, సువర్ణ, స్వర్ణలత, చిన్నమ్మ, నవోదయ, సురేష్, మురళి పాల్గొన్నారు.

మోటరైజ్డ్ ట్రై సైకిళ్ళ పంపిణీకి భారీ ఎత్తున సన్నాహాలు



ఆత్మకూరు, మార్చి21,ప్రభాతవార్త: ఈనెల 23 ఆదివారం నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో మోటరైజ్డ్ ట్రై సైకిళ్ళ పంపిణీ కార్యక్రమం ఆత్మకూరులో జరగనుంది. ఈ సందర్భంగా ఆత్మకూరులో శుక్రవారం ఏర్పాట్లు ప్రారంభించారు. నియోజకవర్గ స్థాయిలో తెలుగుదేశం, జనసేన , బిజెపి నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నారు. మూడుపార్టీల నాయకులు, కార్యకర్